బోయిన కుటుంబానికి నేతల పరామర్శ.

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: టిడిపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర కళింగ కోమటీ సంఘం అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ మాతృమూర్తి ప్రేమకుమారి మృతి చెందిన విషయం పాటకులకు విధితమె. శుక్రవారం పాతపట్నం మాజీ ఎమ్మెల్యే, జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షుడు కలమట వెంకటరమణ తో పాటు పలువురు నాయకులు పరామర్శించి నివాళులర్పించారు.

ముఖ్యమంత్రి సహాయ నిధిని ఎమ్మెల్యే ఎంజిఆర్ అందజేత

విశాలాంధ్ర-హిరమండలం/ పాతపట్నం: పాతపట్నం నియోజకవర్గం ఎల్ ఎన్ పేట మండలంలో గల కరకవలస పంచాయతీ, శ్యామలాపురం గ్రామానికి చెందిన కరణం రాము నోటి క్యాన్సర్‌తో బాధపడుతు చికిత్స చేయించేందుకు కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతూన్న నేపథ్యంలో శాసనసభ్యులు మామిడి గోవిందరావు వద్ద విన్నవించుకోగా ముఖ్యమంత్రి సహాయానిదికిసి ఎం ఆర్ ఎఫ్ కు దరఖాస్తు చేపించి ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.4లక్షలు సి ఎం ఆర్ ఎఫ్ చెక్ ను తన భార్య పిల్లలకుశుక్రవారంపాతపట్నం టీడీపీ కార్యాలయం లో అందించారు. అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి,సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థికస్థోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఈ ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా నిధులు అందిస్తున్నామన్నారు అలాగే ఈ నియోజకవర్గంలో గత పాలకులు ఏరోజైనా సీఎం సహాయనిది కోసం ఒక్క దరఖాస్తు అయిన చేయలేదని నియోజకవర్గ ప్రజలకుఈ సందర్భంగా గుర్తు చేశారు.

వ్యాపారులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస : వ్యాపారులకు ఎటువంటి సమస్య వచ్చిన వారికి అండగా ఉంటామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష వ్యాపారులకు భరోసా ఇచ్చారు. పలాస టీడీపీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే గౌతు శిరీషకు కలిసి వ్యాపారులు వినతి పత్రం అందజేసిన తర్వాత ఎమ్మెల్యే పైవిధంగా స్పందించారు. ఈ సందర్భంగా వ్యాపారులు మాట్లాడుతూ తమకు బెల్లం విక్రయిస్తున్నామని ఎక్సైజ్ అధికారులు పలుమార్లు దాడులు జరిపి, నోటీసులు జారీ చేస్తున్నారని, దీని వల్ల తమ వ్యాపారాలు సన్నగిల్లడమే కాకుండా తాము స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకోలేకపోతున్నాని అవేదన వ్యక్తం చేశారు. సారా తయారీకి నల్ల బెల్లం మాత్రమే వినియోగిస్తారని, తాము నల్ల బెల్లం విక్రయాలు చేపట్టకపోయినప్పటికీ అధికారులు తమపై నోటీసులు జారీ చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని తమకు అదుకోవాలని శిరీషకు కోరారు. దీనిపై స్పందించిన శిరీష ఎక్సైజ్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి వ్యాపారులకు ఇబ్బంది పెట్టవద్దని తెలిపారు. వ్యాపారులకు తాము ఎప్పుడు అండగా ఉంటామని, వ్యాపారులకు ఎటువంటి ఇబ్బందులు కలిగినా తమ వద్దకు వస్తే సమస్యను పరిష్కరిస్తామన్నారు. పలాస ఎమ్మెల్యేకు కలిసిన వారిలో ఎస్.ప్రసాద్, టి.సుధాకర్, కె.వెంకటరమణ, టి.తవిటిరాజు, జె.నరేష్, జె.నాగరాజు, పి.రమణ, టి.రవి, టి.విజయ్, ఎం.సత్యన్నారాయణ, పెంట కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

ప్రతీ క్షణం ప్రజా సేవలో రెవిన్యూ శాఖ..

డిప్యుటీ తహసీల్దార్ బి ప్రసాదరావు

విశాలాంధ్ర-హిరమండలం: ప్రజలు కు ప్రతీ క్షణం ప్రజా సేవలో రెవిన్యూ శాఖ తమ సేవలను అందిస్తుందని హిరమండలం డిప్యుటీ తహసీల్దార్ బి ప్రసాద్‌రావు అన్నారు. శుక్రవారం హిరమండలం మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణములో రెవిన్యూ డే కార్యక్రమంను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రెవిన్యూ విశ్రాంతి ఉద్యోగులను దుస్సాలు వా తో సన్మానం చేశారు. విఆర్‌వోలు ప్రజలతో రెవిన్యూ డే ను నిర్వహించారు. ప్రజలకు ఎల్లవేళలా రెవిన్యూ సిబ్బంది అందుబాటులో ఉండి రెవిన్యూ సేవ లను అందించాలని డిప్యుటీ తహసీల్దార్ ప్రసాద్‌రావు కోరారు. ఆర్ఐఎం కాశీ ప్రసాదరావు, సర్వేయర్ రమణ య్య రెవిన్యూ సిబ్బంది విఆర్‌వోలు వి ఆర్ ఏ లు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను గుర్తించాలి

మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు

విశాలాంధ్ర-పలాస: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిపై కోర్టులో కేసు నమోదు చేయాలని మున్సిపల్ కమిషనర్ నడిపెన రామారావు అన్నారు. శుక్రవారం కార్యాలయంలో అన్ని సచివాలయంల ప్లానింగ్ కార్యదర్శులతో కలసి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ కు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ నడిపేన రామారావు మాట్లాడుతూ మున్సిపాలిటీలో గల అక్రమ కట్టడాలను గుర్తించి కేసులు నమోదు చేసి మున్సిపాలిటీకి ఆదాయంను మెరుగు పరచవలసిందిగా కోరారు.అలాగే ఇంటి నిర్మాణం చేస్తున్న గృహ యజమానులను గుర్తించి ప్రతి వారితో కూడా బిల్డింగ్ అప్లికేషన్లు పెట్టించి వారికి బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ పై అవగాహన కల్పించ వలసిందిగా సూచించారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న వారిని గుర్తించి తగు చర్యలు తీసుకొనేందుకు ప్రతి సచివాలయ సిబ్బంది కూడా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయంల ప్లానింగ్ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నల్ల బెల్లం విక్రయిస్తే కఠిన చర్యలు

ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ పైడి రామచంద్రరరావు

విశాలాంధ్ర-పలాస: దుఖాణాలలో నల్ల బెల్లం విక్రయించిన వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ ఫైడి రామచంద్రరరావు హెచ్చరించారు. శుక్రవారం పలాస ఎక్సైజ్ కార్యాలయంలో వలాస కాశీబుగ్గ జంట పట్టణాలలో ఉన్న వ్యాపారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభత్వం నవోదయం 20 కార్యక్రమంలో బాగంగా నాటుసారా రహిత ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలని లక్ష్యంతో పని చేస్తుందని అందుకు మీరంతా సహకరించాలని కోరారు. నల్లబెల్లంను ఎవరూ విక్రయించకూడదని, ఎవరైన నల్ల బెల్లం కోసం వస్తే తమకు సమాచారం ఇవ్వాలని వ్యాపారులకు సూచించారు. బెల్లం వ్యాపారస్తులు బిఎన్ఎస్ ఎస్ చట్టం కింద బైండోవర్ కావాలని కోరారు. అనంతరం కార్యాలయం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ సూపరెండెంట్ ఎం. గోపాలక్రిష్ణ, వలస ఎక్సైజ్ సిఐ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తమ్మతల్లి హుండీ ఆదాయం రూ.5.59 లక్షలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: స్థానిక శ్రీ కొత్తపల్లి ఆలయ ప్రాంగణంలో గల ఐదు ధర్మ హుండీలు లెక్కించగా 86 రోజులకు గాను రూ 5.59.597 లు ఆదాయం వచ్చిందని కొత్త మంత్రి ఆలయ కార్యనిర్వాహక అధికారి రాధాకృష్ణ తెలిపారు. శ్రీకాకుళం దేవదాయశాఖ సీనియర్ అసిస్టెంట్ జీ. వి .బి .ఎస్. రవికుమార్ ఆధ్వర్యంలో ఉండీల లెక్కింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ సిబ్బంది, స్థానిక పోలీసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఫోటో: కొత్తమ్మ తల్లి ఆలయంలో ఉండిలు లెక్కిస్తున్న భక్తులు: 20ఎస్‌కెఎల్ఎం16

చిత్తశుద్ధితో పనిచేయండి : ప్రత్యేక అధికారి గడ్డమ్మ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గ్రామాల్లో శనివారం ఉదయం ఏడు గంటలకే అందరికీ యోగ కార్యక్రమాన్ని నిర్వ హించేందుకు ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పనిచేయాలని మండల ప్రత్యేక అధికారి ఆర్.గడ్డమ్మ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశం మందిరంలో ఆమె పంచాయతీ కార్యదర్శులు ఇతర శాఖల సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాఆరోగ్య దృష్ట్యా గ్రామాల్లో యోగా యోగ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రత్యేక దృష్టి సాధించిందని, అందుకోసం శనివారం నాడు ఈ కార్యక్రమాన్ని దేశమంతటా చేపట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. అందుకోసమే గ్రామాల్లో ఎవరి సచివాలయ పరిధిలో వారు ప్రజలకు యోగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. మండల, స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని అలా ఒక్క రోజుతో ముగిసిపోకుండా ప్రతినిత్యం ఎవరికి వారే యోగ చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు స్థానిక ఈవో పి ఆర్ డి ఆనందరావు, టెక్కలి డి ఎల్ పి ఓ జి గోపి బాల ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో జి హరిప్రసాద్ ఎంఈఓ ఎల్వి ప్రతాప్ ఉన్నారు.

వంశధార జలాలు అందించాలి

విశాలాంధ్ర-మందస: మందస మండలంతో పాటు ఇచ్ఛాపురం నియోజకవర్గం గ్రామాలకు వంశధార జలాలు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వంశధార సాగునీరు సాధన కమిటీ ప్రతినిధులు కోరారు. శుక్రవారం మండలం బాలిగాం పంచాయతీ రైతులతో సాధన కమిటీ ప్రతినిధులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంశధార జలాలు సాధన కోసం రైతులు నడుం బిగించాలని ఈ ప్రాంతానికి నది జలాలు వస్తే రైతాంగం భూములు సస్యశ్యామలం అవుతాయని కమిటీ ప్రతినిధులు అన్నారు. ఈ సమావేశంలో కమిటీ ప్రతినిధులు మార్పు మన్మధరావు కొర్ల హేమారావ్ చౌదరి, ధర్మాపు వెంకటరావు, నల్ల హడ్డి,ఉగ్రివల్లి సోమనాదం, వాయలపల్లి మాధవరావు, దుంపల వైకుంఠ రావు, కొర్నాన గంగాధర్, అంపోలు త్రినాథ్, కొవ్వూరు దాశరధి, గొర్లె అంజి, వాయిల పల్లి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సీజన్‌కు నారుమడులు సిద్ధం

విశాలాంధ్ర-కవిటి: రుతుపవనాలు రాకతో జిల్లాలో అడపాదడపా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి.ఈ నేపథ్యంలో ముందుగానే ఖరీఫ్ పనులు ఆరంభమయ్యాయి.వర్షాలు అనుకూలిస్తుండడంతో రైతులు పొలంబాట పట్టారు. నారుమళ్ళ కోసం పొలాలగట్లు శుభ్రం చేసి పుటియాదల, కవిటి, జగతి, బెజ్జిపుట్టుగ, బోరివంక, వరక, బల్లిపుట్టుగ, మాణిక్యపురం తదితర గ్రామాల్లో రైతులు వరి నారుమళ్లు సిద్ధంగా తయారుచేసి శుక్రవారం విత్తనాలు చల్లారు.

మండల టీడీపీ రైతు సంఘం అధ్యక్షులుగా పైల

విశాలాంధ్ర-కొత్తూరు + టీడీపీ సంస్థ గత ఎన్నికల్లో భాగంగా కొత్తూరు మండలం టీడీపీ రైతు సంఘం అధ్యక్షులుగా ఆ పార్టీ సీనియర్ నేత పైలా లక్ష్మణరావు ఎన్నికయ్యారు .ఈయన మూడు సార్లు కురిగాం గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. తనపై నమ్మకంతో భాద్యతలు అప్పగించిన ఎంఎల్ఏ మామిడి గోవిందా రావు కు కొత్తూరు టీడీపీ రైతు సంఘం నూతన అధ్యాక్షలు పైల కృతజ్ఞతలు అన్నారు.

లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీకి సహకరించండి

- సీనియర్ సివిల్ జడ్జి బి. నిర్మల

విశాలాంధ్ర-టెక్కలి: లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీకి సహకరించాలని సీనియర్ సివిల్ జడ్జి బి. నిర్మల అన్నారు. మండల కేంద్రంలో స్థానిక కోర్ట్ ఆవరణంలో శుక్రవారం న్యాయవాదులతో, పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చేనెల 5వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీకి సహకరించాలని, రాజీ మార్గమే రాజ మార్గం అని తెలిపారు. రాజీకి అనుకూలమైన వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు న్యాయవాదులు, పోలీసులు అధికారులు సహకరించాలని కోరారు. ఈ సమావేశాలులో కోర్టు పూర్తి అదనపు జూనియర్ సివిల్ జడ్జి యు. మాధురి, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పి.అజయ్‌కుమార్, ఇతర న్యాయ వాదులు, టెక్కలి, నందిగాం, మెలియాపుట్టి, టెక్కలి ఎక్సయిజ్ పోలీసు స్టేషన్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సినిమా థియేటర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా 'పొట్నూరు'

విశాలాంధ్ర - నరసన్నపేట: శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల సినిమా థియేటర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా పొట్నూరు వీరభద్రస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం విజయనగరం జిల్లా నెల్లిమర్లలోని సంధ్య థియేటర్‌లో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఏకగ్రీవ ఎన్నికల్లో సినిమా థియేటర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా ఎన్నికైన వీరబద్రస్వామికి నరసన్నపేట కళింగ కోమటి సంఘం ప్రతినిధుల అభినందనలు తెలియచేశారు.

యోగా ఉపయోగాలు అపరిమితం

ఇంటాక్ అదనపు కన్వీనర్ జగన్నాథనాయుడు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: యోగాతో ఉపయోగాలు అపరిమితమైనవని భారతీయ జాతీయ కళలు, సంస్కృతి వారసత్వ సంపద సంస్థ శ్రీకాకుళం విభాగం (ఇంటాక్) అదనపు కన్వీనర్ వావిలపల్లి జగన్నాథనాయుడు పేర్కొన్నారు. యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం విలేకరులతో మాట్లాడారు.ప్రాచీన కాలంలో ఋషులు ఎన్నో ప్రయోగాలు చేసి బహుళ ఉప'యోగా'లు ఉన్న యోగా ఆసనాలను, ముద్రలు వంటి ప్రక్రియలు రూపొందించారని పేర్కొన్నారు. మానవాళి ఆరోగ్య పరిరక్షణ కోసం ఆ రోజే బీజం పడింది. ఎటువంటి మందులకు లొంగని మానసిక వ్యాధులను సైతం తగ్గించగల శక్తి యోగాకు ఉంది. వేల వత్సరాల క్రితం రూపొందించిన యోగ ప్రక్రియలు, మానవాళి ఈ భూగోళం మీద ఉన్నంత కాలం వారి ఆరోగ్య పరిరక్షణకు, మానసిక ప్రశాంతతకు ఉపయోగపడుతూనే ఉంటాయన్నారు. భాగ్యవంతుడైన, నిరుపేద అయినా ఎటువంటి వ్యయం అవసరం లేకుండా యోగాను ఆచరించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతుడిగా జీవించ వచ్చు.. దీర్ఘాయుష్మాన్ భవ అని ధైర్యంగా దీవించగల శక్తి యోగాకు ఉంది. భారతీయ ప్రాచీన సంస్కృతిలో ఒక భాగంగా జీవనశైలిలో ఒక సాధనగా యోగాను ఆచరించారు. కాబట్టి వేల వత్సరాల క్రితం మానవుని ఆయుఃప్రమాణము కొన్ని వందల సంవత్సరాలు ఉండేదని మనకు ప్రాచీన గ్రంథాల ద్వారా తెలుస్తుంది. అటువంటి యోగ ఈ ఆధునిక యుగంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొంది, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఆచరించడానికి ముందుకు వస్తూ ఉన్నారు . ఈ యోగా సాధన భారతీయ జీవనశైలిలో భాగంగా నిలిచి ఉండేది. దానిని ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందేందుకు అవిరళ కృషి చేసిన మన భారత ప్రధాని నరేంద్ర మోడీకి ప్రపంచమంతా ప్రశంసలు అందిస్తోంది. 11 వ ఐప్రపంచ యోగా దినోత్సవంలి సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా యోగాసనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ ప్రతిష్టాత్మక దినోత్సవాన్ని ప్రపంచమే గర్వించే విధంగా నిర్వహిస్తామని తన భుజస్కందాల మీద వేసుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ముందుకురావడం ముదావహంగా ఉందన్నారు.... ఈ విషయం ప్రతి తెలుగు వారికి గర్వకారణం.. ఇది ప్రపంచ రికార్డుగా నిలవాలి అన్నది మన అందరి ఆశ, ధ్యాస. ఆరోగ్య నగరం విశాఖ వేదికగా లక్షలాది ప్రజానీకం వేడుకగా జరుపుతున్న ఈ యోగాసనాల ప్రక్రియ విజయవంతం కావాలని మనతో పాటు ప్రతి భారతీయుడు, ప్రపంచంలో యోగాను ఆచరించి అభిమానించే ప్రతి పౌరుడు ఆకాంక్షిస్తున్నారని జగన్నాథ నాయుడు అన్నారు.

జాయింట్ పట్టాదారులకు తీపికబురు

- భూముల సమస్యల పరిష్కారానికి జూన్ 30 చివరి గడువు

- జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లాలో రీసర్వే పూర్తయిన గ్రామాల్లో జాయింట్ పట్టాదారులుగా వెబ్‌ల్యాండ్-2.0లో నమోదైన రైతులు ప్రభుత్వ పథకాలు పొందడంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా ప్రత్యేక సబ్ డివిజన్ డ్రైవ్ చేపట్టినట్లు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ శుక్రవారం వెల్లడించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా రెవెన్యూ శాఖ సాధారణంగా వసూలు చేసే రూ.500 రుసుమును మినహాయించి, కేవలం రూ.50 నామమాత్రపు దరఖాస్తు రుసుముతోనే జాయింట్ పట్టాల విభజన చేసేందుకు వీలు కల్పించామని ఆయన తెలిపారు. ఈ సేవలు ఉచితంగా లభించనున్నాయని, జూన్ 30వ తేదీ లోపు సంబంధిత గ్రామ సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూవివరాల విభజన అనంతరం అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఇతర పథకాల కోసం రైతులు అర్హులుగా పరిగణించబడతారని జేసీ స్పష్టం చేశారు. ఇప్పటికే పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న జాయింట్ పట్టాదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అన్నదాత సుఖీభవలో అర్హత కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసినవారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు వివరించారు. పేద రైతులకు ఇది గొప్ప అవకాశమని, జూన్ 30వ తేదీలోపు దరఖాస్తు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సారా రహిత గ్రామాలుగా మార్చాలి

ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో సోంపేట, కంచిలి, మందస మండలాల్లో నాటుసారా గ్రామాలను సారా రహిత గ్రామాలుగా మార్చాలని శ్రీకాకుళం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. ఆయన సోంపేట ఎక్సైజ్ కార్యాలయంలో శుక్రవారం అధికారులు, సిబ్బందితో సమావేశమయ్యారు. ముందుగా ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. గతంలో కేసులు నమోదు చేయబడి పరారీలో ఉంటూ అరెస్ట్ కాని వారిని వెంటనే అరెస్ట్ చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నవోదయం 2.0 లక్ష్యాలను చేరుకునేందుకు తగు సూచనలు చేశారు. నాటుసారా గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. నాటుసారా అమ్మకాలు పూర్తిగా మాని వేసిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేయాలని అన్నారు. పనితీరు ఇంకా మెరుగుపర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఎక్సైజ్ సీఐ జీవీరమణ, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ శ్రీనివాసరావు, టాస్క్‌ఫోర్స్ సీఐ మధుకుమార్, ఎస్సైలు కల్యాణి, కుమార్, గురుమూర్తి, సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

యోగ మన జీవితంలో భాగం కావాలి

- మాక్ యోగాలో ఎమ్మెల్యే రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: నిరంతరం యోగా ద్వారా మానసిక ఉల్లాసం కలుగు తుందని యోగ మన జీవితంలో భాగం కావాలని స్థానిక ఎమ్మెల్యే పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం కళాశాల మైదానం వద్ద మాక్ యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం అంత ర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వ ర్యంలో విశాఖపట్నంలో జరుగు మెగా యోగా కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు శుక్ర వారం మాక్ యోగ ప్రదర్శిస్తున్నట్లు వివరించారు. విశాఖపట్నంలో శనివారం యోగాంధ్ర 2025 రాష్ట్రా నికి గొప్ప గౌరవమని తెలిపారు. అన్ని శాఖలు సమ న్వయంతో వ్యవహరించి రికార్డు స్థాయిలో హాజరు కావాలని కోరారు. ప్రధాని మోడీ యోగాను అంత ర్జాతీయంగా గుర్తింపుని ఇచ్చేందుకు విశాఖలో జరిగే ఉత్సవం గొప్ప స్ఫూర్తిని ఇవ్వాలన్నారు. నిరంతరం యోగా చేసేవారు వైద్యులకు దూరంగా ఉంటారని సర్వ వ్యాధుల నివారణకు యోగ దివ్యౌషధం అన్నా రు. ఇటువంటి యోగాను జీవితంలో భాగస్వామ్యం చేసుకుంటే నిరంతరం ఆరోగ్య సమస్యలు తలెత్తవని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలాజీ ప్రసాద్ తో పాటు నాయకులు తమ్మినేని గీత సాగర్, మొదలవలస రమేష్, డ్వాక్రా సంఘాలు, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొని యోగా గురువు బగాది పాపారావు, లగుడు అప్పన్నలు స్థానికులతో యోగా సనాలు వేయించారు.

నిబంధనలు విరుద్ధంగా ఉన్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

- అక్రమంగా వసూలు చేస్తున్న విద్యాసంస్థలను గుర్తించి వాటిని సీజ్ చేయాలి

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.నాగభూషణం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా నడుపుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలను గుర్తించి వాటి మీద చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.నాగభూషణం జిల్లా అధ్యక్షులు ఎస్.రాము లు కోరారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా ఏడి కి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై సమస్యలతో కూడిన వినతి పత్రం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ స్కూల్స్ నడుపుతూ విద్యను వ్యాపారంగా మార్చి వేలాది రూపాయలు ధనార్జనే ధ్యేయంగా పుస్తకాలు యూనిఫామ్ పేరుతో దందా కొనసాగిస్తున్న నారాయణ, శ్రీ చైతన్య, గ్లోబల్ స్కూల్, జే వై, రవీంద్ర, భారతి, భాష్యం, కేశవరెడ్డి, గురజాడ, ఎస్ ఆర్ వంటి విద్యాసంస్థలు పై చర్యలు తీసుకోమన్నా ఇంతవరకు ఏ విద్య సంస్థ పైన కూడా ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం తగదన్నారు. ఇప్పటికైనా అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, విద్య హక్కు చట్టాన్ని అవహేళన చేసే లా నడుపుతున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బి.సంతోష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కే.సాయి, ఆర్.సోమేష్, బి.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: దేశవ్యాప్తంగా క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుందని మండలం కొత్తపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వరుణ్ తెలిపారు. శుక్రవారం మండలం దంత ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధిలోని సరియాపల్లి గ్రామంలో క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా క్షయ వ్యాధి నిర్మూలన వ్యాధి లక్షణాలు మరియు వ్యాధి సోకిన తర్వాత వ్యాధిగ్రస్తులు తీసుకోవలసిన జాగ్రత్తలు, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకుని నిర్దేశించిన మందులను వాడాలని, అలా వాడటం వల్ల వ్యాధి తీవ్రతతో పాటు వ్యాప్తిని కూడా అరికట్టవచ్చునని ఆయన అన్నారు. క్షయ వ్యాధిని నిర్మూలించడానికి ఆరోగ్య శాఖ ప్రత్యేకమైన దృష్టి సాధించిందన్నారు. అందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతుందని ప్రజలందరూ ఈ సేవను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పిహెచ్సి సూపర్వైజర్లు, టీవీ సూపర్వైజర్లు, మరియు దంత ఆయుష్మాన్ ఆరోగ్యం సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఓ ఆశ కార్యకర్తలు, గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

బ్యాంక్ సేవలను ప్రజలు సద్వినియోగం చసుకోవాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చసిన సి. ఎస్. బి. బ్యాంక్ సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆయన కోటబొమ్మాళిలో నూతనంగా ఏర్పాటు చేసిన సి. ఎస్.బి బ్యాంకును శుక్రవారం ప్రారంభించారు. అన్ని రకాల బ్యాంకులు మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం వల్ల మండలం అభివృద్ధి చెందడంలో తోపాటు, బ్యాంక్ సేవలు ప్రజలకు మరింత దగ్గరవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వర రావు, మాజీ జడ్పిటిసి నంబాళ శ్రీనివాస్. జోనల్ బ్యాంక్ మేనేజర్ మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అసంపూర్తిగా పైపులైన్ పనులు ఇబ్బంది పడుతున్న ప్రజలు

విశాలాంధ్ర-జలుమూరు : మండల కేంద్రం సారవకోట ప్రజలకు ఇంటింటా తాగునీరు సరఫరా అందించాలని ధ్యేయం తో మూడు నెలల క్రితం ప్రారంభించిన పైపులైన్ పనులు నత్తనడకగా నడుస్తున్నందున ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. బజారు వీధి నుండి మేదరీది వెళ్లే వరకు ఒక ప్రక్క వేసిన పైపులైన్లు కాలువలు సక్రమంగాపూడ్చకపోవడంతో ప్రజలు తమ ఇంటికి వెళ్లేందుకు అనేక ఇబ్బందులు పడుతున్నారు

అదే వీధి ఇరుకుగా ఉండడం ఆపైన ఈ పనులు సక్రమంగా పూర్తికాక పోవడం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా గుత్తేదారులు అధికారులు పరిశీలించి ప్రజల సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

మరమ్మతులేని సాగునీరు కాలువలు రైతులకు సాగునీరు అందేనా?

విశాలాంధ్ర-జలుమూరు : ఈ ఏడాది ఖరీఫ్ చేసిన దగ్గర అవుతున్న సమయానికి కూడా వంశధార ప్రధాన ఎడమ కాలువలు పిల్ల కాలువలు నేటికీ ఎటువంటి మరమ్మత్తులు ప్రభుత్వం చేపట్టకపోవడంతో ఈ ఏడాది సాగునీరు అందేనా అని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. కొన్ని సంవత్సరాల నుండి జలుమూరు మండలంలో 13 కిలోమీటర్ల పొడవు గల వంశధార ప్రధాన ఎడమ కాలువ కిఎటువంటి మరమ్మతులు జరగకపోవడం రైతులు ఆందోళన చెందుతున్నారు. మరి కొద్ది రోజుల్లో సాగునీరు అందితే వ్యవసాయ పనులు జరుగుతాయని బ్యారేజీ నుండి దిగు ప్రాంతాలకు నీరు వచ్చే సమయంలో కాలువ గట్లు శిథిలావస్థకు చేరినందున వరద అధికమైతే గట్లు తెగే పరిస్థితి ఉందని పలు గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. కనీసం మరమ్మతులు నోచుకోకపోవడంతో కాలువ గట్లతోపాటు నీరుని ఉపయోగించే షట్రులు కూడా పింపురు పట్టడంతో పనిచేయడం లేదని దీని వలన మరింత ప్రమాదం ఉంటుందని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం చర్యలు చేపట్టిన సమయం చాలదని కనుక ఈ ఏడాదికి ఇంతే అని రైతులు అంటున్నారు.

ఘనంగా రెవెన్యూ డే

విశాలాంధ్ర-కవిటి: ప్రజలందరితో మమేకమయ్యేది రెవెన్యూ శాఖ అని డెప్యూటీ తహసీల్దార్ ఎం.కృష్ణ మూర్తి అన్నారు. కవిటి తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రెవెన్యూ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర శాఖలతో పోల్చితే రెవెన్యూతోనే ప్రజలకు ఎక్కువ సంబంధాలు ఉంటాయని, సర్వే, భూరికార్డులు గురించి వివరించారు. అనంతరం రెవెన్యూలో వివిధ హోదాల్లో సేవలందించిన విశ్రాంత డిప్యూటీ తాహసిల్దార్ ఎం.అప్పలరాజు, బార్ల ధనుంజయం, విశ్రాంత విఆర్ఓలు బార్ల జగన్నాదం, గొండ్యాల రామూర్తిలను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో స్వచ్ఛభారత్

విశాలాంధ్ర-కవిటి: కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం యోగా దినోత్సవం సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ప్రాంగణంలో పిచ్చి మొక్కలు, చెత్తా చెదారాన్ని ఏరి కాల్చివేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.సింహాచలం మాట్లాడతూ ఆరోగ్యభారత్ నిర్మాణంలో కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. శనివారం యోగా కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో జె. పాపారావు, జి.విష్ణుమూర్తి, పి.హరి, కె. ఉగాది నాయుడు,డి. అనసూ య, బి.శ్రీనుబాబు, కె కరుణశ్రీ, డి రమేష్, ఎల్ ఆనంద్, బి.అంజన, విద్యార్థులు పాల్గొన్నారు.

పాతపట్నంలో నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదేశానుసారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలును పాతపట్నం లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం మండల టీడీపీ అధ్యక్షులు పైల బాబ్జి,తో పాటు మండల నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచాలి

విశాలాంధ్ర-పలాస: మున్సిపాలిటీలలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచాలని ఆయా సంఘం నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు చేపడుతున్న సమ్మెలో బాగంగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా అవుట్సోర్సింగ్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నామన్నారు. పని ఒత్తిడి పెరుగుతున్న జీతాలు పెంచడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు తమకు అందడం లేదని, చాలి చాలని జీతాలతో జీవనం సాగించడం కష్టంగా ఉందని తమకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే శిరీష స్పందిస్తూ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఉద్యోగులకు న్యాయం చేసేలా చూస్తామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో కామేశ్వరరావు, సత్యన్నారాయణ, సురేష్, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయబీసీ సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా కిల్లి

.విశాలాంధ్ర, కొత్తూరు: జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కొత్తూరు కు చెందిన కిల్లి. కుమారా స్వామి ని ఆ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నియమించారు ఇందుకు సంబంధించి నియామక ఉత్తర్వులను హైదరాబాద్ బీసీ సంక్షేమ సంఘం కేంద్ర కార్యాలయం లో కిల్లి కి అందజేశారు జిల్లా లో బీసీ ల సంక్షమానికి , ఆర్థిక పరిపుష్టికి .కృషి చేఇస్తానని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా. నూతన ఆర్గనైజింగ్ సెక్రటరీ కిల్లి అన్నారు

వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వార్షికోత్సవం

విశాలాంధ్ర సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం నౌపడ గ్రామం టెక్కలి వీధిలో గల శ్రీ లక్ష్మీ గణపతి ఆలయం వార్షికోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు బరాడ విశ్వగురు శర్మ, విధాత శ్రీ నాగేశ్వరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు లక్ష్మీ గణపతి హెూమాలు ఘనం గా నిర్వహించడం జరిగింది. దుర్గారావు బాబ్జి లక్ష్మీ దంపతులు ఈ పూజలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు వార్షికోత్సవ పూజలు నిర్వహించారు. స్వామివారికి మహా హెూమాలు పూర్ణాహుతి సమర్పించి అనంతరం మహా హారతి ఇచ్చారు. భక్తులకు విశేషంగా ప్రసాద్ వితరణ చేసి. నిరుపేదలకు బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు విశేషంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

రెవెన్యూ ఉద్యోగులకు సన్మానం

విశాలాంధ్ర -పలాస: రెవెన్యూ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పలాస తహసిల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహశీల్దార్ వాయిల పల్లి గిరిబాబు అద్వర్యంలో ఉత్తమ సేవలు అందించిన రెవెన్యూ అధికారులకు కార్యాలయ ఆవరణలో సన్మానించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ తహసి ల్దార్ వాయిలపల్లి గిరిబాబు మాట్లాడుతూ ప్రభుత్వంలో రెవెన్యూ శాఖ ఎంతో కీలకమైనదని అన్నారు. ఈ శాఖ ద్వారా ఎన్నో రంగాల వారికి జననం నుంచి మరణం వరకు వివిద రకాల సేవలు అందిస్తున్నామన్నారు. అందులో ముఖ్యంగా రైతులకు ఎక్కువగా సేవలు అందించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ శాఖలో ఉద్యోగం రావడం పూర్వ జన్మ సుకృతంగా బావించాలన్నారు. ఉద్యోగంలో ఉన్న వారందరు బాధ్యతయుతంగా తమ విధులు నిర్వ హించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. లు ఖగేశ్వరరావు, ప్రసాదరావు, సర్వేయర్ గిరి, రివెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల అరాచకాలకు తప్పక మూల్యం చెల్లించాలి : చింతాడ

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : టీడీపీ నాయకులు గ్రామాల్లో తాము చేస్తున్న అరాచకాలకు భవిష్యత్తులో తప్పక మూల్యం చెల్లించుకుంటారని ఆమదాలవలస నియోజకవర్గ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. సరుబుజ్జిలి మండలం, చిగురువలస గ్రామంలో ఇటీవల రాజకీయ కారణాలతో వైసీపీ కార్యకర్త జరుగుళ్ల రాజారావు నివాస గృహాన్ని కూల్చివేయడంతో సరుబుజ్జిలి మండల వైసీపీ నాయకులతో కలిసి చింతాడ రవికుమార్, ఆ కుటుంబాన్ని పరామర్శించి వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తమకు అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా చింతాడ రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలముందు ప్రజకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, ప్రశ్నిస్తున్న వైసీపీ నాయకులు, కార్యకర్తలపై ఇటువంటి

దుశ్చర్యలకు పాల్పడుతుందని భవిష్యత్తులో ఇటువంటి చర్యలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రవికుమార్ అన్నారు. ఇప్పటికైనా టీడీపీ నాయకులు గ్రామాల్లో కక్ష్య పూరిత రాజకీయాలు మాని అభివృద్ధికోసం పాటుపడాలని, అలాగైతే తాము గ్రామాల్లో సహకారం అందిస్తామని, కాదని ఇలాంటి కవ్వింపు చర్యలకు పాల్పడితే భవిష్యత్తు పరిణామాలు చాలా తీవ్రంగా వుంటాయని రవికుమార్ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సరుబుజ్జిలి మండల జడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు, మాజీ జేసీఎస్ కన్వీనర్ అత్తులూరి రవికాంత్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ కోవిలాపు శేఖర్, దకరవలస సర్పంచ్ సురవరపు తిరుపతిరావు, మెట్ట నందేసు, కెప్టెన్ రామారావు, చిగురువలస వైసీపీ నాయకులు చల్ల ఎర్రయ్య, పల్లి శాంతారావు, ముద్దాడ రంజిత్, దనాల చిరంజీవి, బేపల రవి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి దొంగలను నిలువరించ లేరా

మామూళ్ల మత్తులో సిబ్బంది చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు

విశాలాంధ్ర-ఆమదాలవలస: పురపాలక సంఘ పరిధిలో పైపులు మరమ్మత్తు కార ణంగా తాగునీటి సరఫరా ఎప్పటికప్పుడు నిలిచిపోతుంది. తాగునీటిని మోటార్ల ద్వారా దొంగతనం చేస్తున్నా అధికారులు చూస్తూ ధృతరాష్ట్ర పాలన సాగిస్తు న్నారన్న విమర్శలు ఉన్నాయి. వేసవి ఎద్దడి కారణంగా తాగునీటి కోసం స్థానికులు అనేక పాట్లు పడుతున్నారు. తాగునీటి సరఫరా ఎప్పటికప్పుడు నిలిచిపోవడంతో మరమ్మతుల పేరిట రోడ్లను తవ్వే స్తున్నారు. ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్న పాల కులు కనీస చర్యలు చేపట్టడం లేదు. కొంతమంది సాగునీటి సరఫరా లోని వ్యక్తులు పైప్ లైన్ కు మోటా ర్లు సమకూర్చుకున్న యజమానులతో లాలూచీలు ఉన్నట్లు తెలుస్తుంది. సమితులు కాలంలో వేసిన పైపులైను కావడంతో ప్రధాన రహదారి కిందనే పైప్ లైన్ ఉంది. దీంతో మరమ్మతులు వచ్చినప్పుడు రోడ్డు ను ఎప్పటికప్పుడు తవ్వి ప్రయాణాలకు ఇబ్బం దులు కలిగిస్తుంది. ప్రధానంగా ఈ దుస్థితికి కారణం పైపులైనుకు మోటర్లు తగిలించటమే అని స్పష్టం అవుతుంది. వంశధార నాగవల్లి నదులలో వంపు హౌస్ లు ఉన్నాయి. నదులలో సిల్ట్ పేరుకుపోవడం తో డిస్ట్రిబ్యూషన్ బావులకు నీరు అందడం లేదు. దీంతో తాగునీటి సరఫరాకు నిరంతరం అంతరాయం ఏర్పడుతుంది. అటు మోటార్లను నిలువరించక, ఇటు నదులలో ఇసుక తవ్వకాలను నిర్మూలించక పోవడం తో ఈ దుస్థితి ఏర్పడుతుంది. గత పాలకులు మౌఖిక ఆదేశాలతో పదుల శాతం లో ఉన్న మోటార్లు ప్రస్తు తం కూటమిపాలనలో రెట్టింపయ్యాయి. ఇటీవల స్పెషల్ డ్రైవ్ పేరిట 16 మోటార్లను సీజ్ చేసి రోజు గడవక ముందే వాటిని తిరిగి

వాటర్ సప్లై ఇంజనీ రింగ్ విభాగం అధికారులే సరి చేయటం గమనార్హం. అధికారుల నిర్లక్ష్యం కారణంగా సామాన్యులకు తాగు నీరు అందడం లేదు. అధికార పార్టీ నాయకులు, స్థాని క నాయకులు మాటలే నియమ నిబంధనలుగా అధి కారులు పాటించనంతవరకు ఈ పరిస్థితుల్లో ఎటువం టి మార్పు ఉండదు. పన్నులు కట్టే సామాన్యుడు ఈ దుస్థితిని జీర్ణించుకోలేక తిరగబడే రోజున అటు పాల కులు ఇటు అధికారులు వారికి సమాధానం చెప్పాల్సి ఉంటుంది అని గమనిస్తే పాలన బాగుంటుందన్న నమ్మకం ఉంటుంది. తాగునీటి సరఫరా కోసం రోడ్లు ఎప్పటికప్పుడు తవ్వేస్తు నీటి సరఫరాను నిలి పేస్తున్నారు. పలుకుబడి గల పెద్దల మోటర్లు బయట ఉన్నప్పటికీ వాటిని నివారించిన పాపాన పోలేదు. నీటిని మోటార్ల ద్వారా చౌర్యం చేస్తున్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు అంటే వారిచ్చే నెల మామూలు ఎన్ని వాటాలు సర్దు కుంటున్నారో అన్న విమర్శలు ఉన్నాయి.

తాగునీటి దొంగలను నిలువరించ రా...!

పట్టణంలోని పైప్ లైన్ ద్వారా అందిస్తున్న తాగునీటికి మోటార్లు బిగించి నీటిని దొంగిలిస్తున్న పెద్దలను అధి కారులు నిలువరించలేరా అన్న ప్రశ్నలు తలెత్తుతు న్నాయి. తాగునీటి సరఫరాకు నిరంతరం మరమ్మ తుల పేరిట బిల్లులు తెచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఈ విషయం మున్సిపాలిటీ సమీక్షలో ప్రస్తుతం ఎమ్మెల్యే రవికు మార్ బహిర్గతం చేసిన అధికారులు తీరు మారడం లేదు. ఇప్పటికే పట్టణంలో అంతంత మాత్రంగా వస్తు న్న తాగునీటిని దొడ్డి దారిన ట్యాంకర్ల కు ఎక్కిస్తూ నిల్వ ఉంచు కుంటున్న దొంగలను నియంత్రించ లేరా అనే ప్రశ్నలు ఉన్నాయి. మోటార్లు పైపులైను కు ఎక్కడ ఉన్నాయి ఎన్ని ఉన్నాయి అనేది సాంకేతిక సిబ్బంది కి ఎరుక అయినప్పటికీ ఎందుకు నివారించటం లేదు తెలియాల్సి ఉంది. సిబ్బంది పైన అజ మాయిషీ చెలాయించే సూపర్వైజర్ నీటి దొంగల వద్ద నుంచి కొంత మొత్తం వసూలు చేస్తున్నారన్న విమ ర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే సాంకేతిక అధికా రికి ఇతరులకు ఎప్పటికప్పుడు వచ్చే దాంట్లో పంప కాలు జరుగుతున్నాయని బహిరంగ విమర్శలు ఉన్నాయి. ఇటీవల 16 మోటార్లను సీజ్ చేసిన తరు వాత ఏమైందో తెలియదు గాని రోజు వ్యవధిలోనే యజమాని ఎలా చెప్తే అలా బిగించి రావాలని సిబ్బం దికి అధికారి ఆదేశిం చారు అంటే ఆంతర్యం అవగతం అవుతుంది. అం తేకాకుండా ఎప్పటికప్పుడు మరమ్మ తుల పేరిట ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

పీఎం జుగా సేవలను ప్రజలు వినియోగించుకోవాలి - ఐటీడీఏ ఏపీవో చిన్నబాబు

విశాలాంధ్ర. కొత్తూరు: పీఎం జుగా సర్వే ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందుతాయని, ఆ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు అన్నారు. శుక్రవారం కొత్తూరు మండలంలోని అల్తి గ్రామంలో పీఎం జుగా గ్రామసభను నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ పీఎం జుగా సర్వే ద్వారా గుర్తించిన వివిధ రకాల ప్రజల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పీఎం జుగా ద్వారా అందే సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇప్పటివరకు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, హెల్త్ కార్డ్స్, బర్త్ సర్టిఫికెట్లు లేనివారు, అంతే కాకుండా గ్యాస్ కనెక్షన్ లేనివారు, బ్యాంకు అకౌంట్లు లేనివారు పీఎం జుగా సర్వే ద్వారా ఆయా శాఖల వద్ద పొందవచ్చని అన్నారు. ఈనెల 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఎంపిక చేసిన గిరిజన గ్రామాల్లో పీఎం జుగా గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఐటీడీఏ పరిధిలోని రెండు జిల్లాల్లో కలిపి 88 గ్రామాల్లో పీఎం జుగా గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. దీనిలో పార్వతీపురం మన్యం జిల్లాకు సంబంధించి 54 గిరిజన గ్రామాలు, శ్రీకాకుళం జిల్లాలో 34 గిరిజన గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ డీడీ అన్నదొర, కొత్తూరు ఎంపీడీవో, ఇతర మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యోగాను జీవితంలో ఒక భాగంగా అలవాటు చేసుకోవాలి

విశాలాంధ్ర-టెక్కలి: యోగాను ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా అలవాటు చేసుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి. గోవిందమ్మ అన్నారు. మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగా శిక్షకురాలు సత్తారు ఉషారాణి ఆధ్వర్యంలో వాకర్స్, అధ్యా పకులు, విద్యార్థులచే వివిధ యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ రోజూ క్రమం తప్పకుండా ఆసనాలు వేయటం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. యోగాను ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని, యోగా వలన శారీరక మానసికంగా ఆహ్లాద వాతావరణం కలిగి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, వాకర్స్, విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో రెవెన్యూ అధికారులు సత్సంబంధాలు కలిగివుండాలి

తహశీల్థార్, టి.సత్యన్నారాయణ

విశాలాంధ్ర-నరసన్నపేట: రెవెన్యూ అధికారులు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని తహశీల్దార్, టి.సత్యన్నారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ డే తహశీల్దార్, సత్యన్నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ తహశీల్దార్, చల్లా నమఃశ్శివాయకు పుష్పగుచ్ఛమందించి, శాలువతో ఘనంగా సన్మానం చేశారు. అలాగే రేషన్ డీలర్లు లావేటి మురళీ, దండుపాటి భాగ్యలక్ష్మీ, గంట్యేటి శ్రీలక్ష్మీలకు రేషన్ డీలర్ల ధృవపత్రాలు అందచేశారు. అనంతరం తహశీల్దార్, సత్యన్నారాయణ మాట్లాడుతూ రేషన్ డీలర్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వినియోగదారులకు సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరెండెంట్, పొదిలాపు శ్రీనివాసరావు, మండల సర్వేయర్, అప్పలస్వామి, ఆర్.ఐ, సాయిరాం, సిఎస్డిటి, రామకృష్ణ, ఎలక్షన్ డిటి. కె.శరత్‌బాబు, విఆర్వోలు, జె.శ్రీనివాసరావు, ఏ.అఖిల, బి.పద్మలీల, తోట లక్ష్మణరావు, బి.శ్యామసుందర్, సిహెచ్.శోభారాణి, బి.హిమగిరి, దాసరి రాంబాబు, కంప్యూటర్ ఆపరేటర్లు, కె.అశోక్‌కుమార్, వంకతాటి కిరణ్మయి, విఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో రెవెన్యూ శాఖ అత్యంత కీలకం

- మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు.

విశాలాంధ్ర-టెక్కలి: ప్రజాస్వామ్యంలో రెవెన్యూ శాఖ అత్యంత కీలకమైనదని ప్రతి రెవెన్యూ ఉద్యోగి రోజుకు విజ్ఞానాన్ని పెంపొందించుకొని విధులు నిర్వహిస్తే అద్భుతమైన ఫలితాలు ఉంటాయని టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు పేర్కొన్నారు. మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవ కార్యక్రమం తహసిల్దార్ రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రెవిన్యూ సేవలను గుర్తించి రెవిన్యూ డే జరుపుకోవటం చాలా మంచి కార్యక్రమం అని, రెవిన్యూ సేవలు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని కొనియాడారు. సమాజంలో అన్ని రంగాలలో కీలకమైనది ఒక్క రెవెన్యూ శాఖ అని చెప్పుకొచ్చారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన విశ్రాంతి రెవెన్యూ అధికారి శ్యామ్ సుందర్ రావుకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మామిడి రాము,కోళ్ల లవకుమార్, ప్రఫుల్ల పరిడ నాయకులు, కార్యకర్తలు మరియు వీఆర్వోలు, వీఆర్ఏలు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

విశాలాంధ్ర-నరసన్నపేట: యోగా చేయటం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని సత్యవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, వకుళ రత్నమాల అన్నారు. శుక్రవారం స్థానిక పాఠశాలలో విధ్యార్థులకు యోగా మాస్టర్, అప్పన్న యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, రత్నమాల మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విధ్యార్థులకు యోగాసనాలు వేయించామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బి.కేశవరావు, పి.డి, జ్యోతిరాణి తదితరులు పాల్గొన్నారు.

వివాద స్థలంలో నిలిచిన పనులు

-పోలీస్ అత్యుత్సాహం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస పట్టణ నడిబొడ్డులో వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న స్థలం వివాదాల నడుమ చిక్కుకుంది. పుల్లేటికుర్తి వెంకటరమణ తన పేరున రిజిస్ట్రేషన్ ఉందని డాక్యుమెంటులను రెవిన్యూ పోలీస్ అధికారులకు అందించారు. అదే 135 సర్వే నెంబర్ల బొడ్డేపల్లి విజయ్ కుమార్ తన కుటుంబ సభ్యులకు ఉందంటూ ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. పోలీసుల అత్యుత్సాహంతో స్థలము లో వివాద పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు వద్ద ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో అక్కడనుండి వెనుదిరిగారు. ఉన్నతాధికారులు ఆదేశించారు కనుక పనులు నిలిపివేయాలని హుకుం జారీ చేశారు. స్థలం నాదంటూ నా పనులను ఎందుకు నిలిపివేస్తా రని వెంకటరమణ ప్రశ్నించారు. దీంతో పోలీసులు వెనిదిరిగి మరలా అక్కడికి చేరుకున్నారు. ఒక దశలో స్థానిక ఎమ్మెల్యే వద్ద పంచాయతీ కి సమ్మతించి ఇరు వర్గాలు చేరుకున్నారు. అక్కడ కూడా స్థల వివాదం తేలికపోవడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. అంతేకాకుండా ఒకరిపై ఒకరు కేవీట్ వేసి స్థలంలో రెండు నెలల పాటు ఏమీ చేయకుండా ఉన్నారు. ఇటీ వల కొంతమంది ప్రోద్బలం తో విజయ్ కుమార్ జెసిబి తో తవ్వించి ట్రాక్టర్లతో అక్కడ మట్టిని తరలించారు. దీంతో ప్రత్యర్థి వెంకటరమణ రెవెన్యూ, పోలీస్ ఉన్నతాధికారులను ఆశ్రయించి తన స్థలాన్ని తనకి ఇప్పించి న్యాయం చేయాలని అభ్యర్థించారు. దీంతో రెవెన్యూ అధికారులు నీ స్థలంలో నువ్వు హద్దులు నిర్ణయించు కోవాలని మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్టు సమాచారం. దీంతో మూడు రోజులుగా బౌండరీ వాలు నిర్మాణ పనులు చేపట్టారు. శుక్రవారం పోలీసులు హఠాత్తుగా వచ్చి శాంతి భద్రతల సమస్య తలెత్తు తుందని తక్షణమే పనులు నిలిపి చేయాలని ఆదే శాలు ఇచ్చారు. తనకు ఎటువంటి నోటీసు లేనందున ఉన్నతాధికారుల తన స్థలాన్ని హద్దులు నిర్ణయించు కోమన్నారని వెంకటరమణ వారితో వివరించడంతో స్థానికులు ఒక్కసారిగా గుమి కూడారు. పరిస్థితి బాగోలేదు అన్న ఉద్దేశంతో పోలీసులు వెనుతిగారు. మరి కొంత సమయం తర్వాత మరి కొంతమంది పోలీసులు అక్కడికి వచ్చి వీడియోలు తీసి వెంక టరమణకు పోలీసు అధికారి ఫోన్ చేశారని ఇచ్చారు. అందులో పది నిమిషాల్లో స్థలం ఖాళీ చేయకుంటే నీకు నీ పని వారికి బొక్కలు ఇరగతాన్ని లోపల వేస్తానని ఫోన్లో ఆదేశించారు. అయినప్పటికీ తన స్థలాన్ని తాను చదును చేసుకుంటే తప్పేమిటి అని వెంకటరమణ అక్కడే ఉండిపోయారు. వెను వెంటనే పోలీసు నోటీసు జారీ చేశారు. వివాదాల నడుమ ఉన్న కారణంగా ఇరువురు కూడా స్థలంలో ఎటువంటి కార్యకలాపాలు చేయరాదని తెలియజేస్తూ నోటీస్ ఇచ్చారు. తదుపరి రెవెన్యూ ఆదేశాల మేరకు వివాదాలను పరిష్కరించ వున్నామని నోటీసులో పేర్కొ న్నారు. నోటిస్ అందుకున్న తర్వాత అక్కడ జరుగుతున్న పనులను నిలిపివేశారు. ఈ విషయమై సీఐ సత్యనారాయణ ను వివరణ కోరిక రెవిన్యూ అధి కారులు ఎవరికి ఎండార్స్మెంట్ ఇవ్వలేదని ఇరు వర్గా లు కూడా ఆ స్థలంలో పనిచేయరాదని, ఒకవేళ నిబంధనలు కాదని పనులు చేస్తే బైండ్ ఓవర్ కేసు నమోదు చేస్తామని అందుకే నోటీస్ అందించామని తెలిపారు.

విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-సోంపేట : మండలం పలాసపురం రైతు సేవ కేంద్రం వద్ద సబ్సిడీపై వరి విత్తనాలను జడ్పిటిసి తడక యశోద, పలాసపురం గ్రామపంచాయతీ సర్పంచ్ తడక జోగారావు రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లా డుతూ వ్యవసాయంలో మెలకువలు పాటి స్తూ మంచి దిగుబడి సాధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అసిస్టెంట్ జీవిత, రైతులు పాల్గొన్నారు.